తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట | యాద్రాద్రి భువనగిరి
బుధవారం 17 డిసెంబర్ 2025 | పేజీలు : 8



విద్యార్థి దశ నుంచే వ్యవసాయంపై

## అవగాహన పెంచుకోవాలి

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** విద్యార్థి దశ నుంచే వ్యవసాయం పై అవగాహన పెంచుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును ఎస్ఎల్ ఎస్ స్కాలర్స్ స్కూల్ విద్యార్థులు సందర్శించిన సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ యార్డులో పంటల కొనుగోలు విధానం, నాణ్యత పరీక్షలు, తేమ శాతం కొలవడం వంటివి చూసి నేర్చుకోవాలని అన్నారు. రైతులు తమ పంటలను ఎలా అమ్ముకుంటారు, ప్రభుత్వం అందించే సౌకర్యాలు ఎలా ఉన్నాయో తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి ఎండీ ఫసియోద్దీన్, మార్కెట్ సిబ్బంది ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# ఆగ్రహించిన రైతులు..



రోడ్డుకు ధాన్యం లారీ అడ్డుపెట్టి నిరసన

**రామన్నపేట, డిసెంబర్ 16 (జనంసాక్షి):** కొనుగోలు కేంద్రంలో కాంటాలైన ధాన్యాన్ని మిల్లర్లు దిగుమతి చేసుకోకపోవడాన్ని నిరసిస్తూ రైతులు ఆందోళన చేపట్టారు. మండలంలోని ఇస్కిల్ల గ్రామానికి చెందిన ఎనిమిది మంది రైతుల ధాన్యాన్ని పిఏసిఎస్ కొనుగోలు చేసి 11 రోజులు గడుస్తున్న రైస్ మిల్లర్లు దిగుమతి చేసుకోకపోవడంతో రైతులు ఆగ్రహించి మంగళవారం స్థానిక సుభాష్ సెంటర్లో ధాన్యం లారీ లోడ్ ను తీసుకువచ్చి చిట్యాల - భువనగిరి రహదారిపై అడ్డంగా పెట్టి నిరసన వ్యక్తం చేశారు.

ఇరువైపులా ట్రాఫిక్ జామ్ అవ్వడంతో ఎస్సై మిల్లర్లతో మాట్లాడి ధాన్యం దిగుమతి చేస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించుకున్నారు.

సమస్యాత్మక గ్రామాలకు

## సందర్శించిన సీపీ

- నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- విజయోత్సవాలను అనుమతి లేదు - సీపీ

3



## తండ్రి మృతికి కారణమైన వారిని శిక్షించాలని కూతురి ధర్నా..

వార్తా లోపలి పేజీలో

# సమస్యత్మ కేంద్రాల్లో ప్రత్యేక భద్రత



- గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యం లో 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్ ) అమలు..
- పోలింగ్ నిర్వహణకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు..
- విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు..
- ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకువాలి..
- ఎన్నికల విధులో ఉన్న సిబ్బంది అలసత్వం వహించవద్దు..
- జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్..

**దేవరకొండ, డిసెంబర్ 16 (జనంసాక్షి)** జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీ భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ తెలిపారు. దేవరకొండ నందు సిబ్బందికి ఎన్నికల విధులపై బ్రీఫింగ్ కార్యక్రమంలో మాట్లాడుతూ రేపు 17వ తేదీన మూడో విడత దేవరకొండ డివిజన్ పరిధిలోని దేవరకొండ, చింతపల్లి, కొండమల్లేపల్లి, డిండి,చందంపేట,గుడిపల్లి, గుర్రంపోడు, నేరేడుకొమ్ము, పి.ఏ పల్లి, మొత్తం 09 మండలాల్లోని 269 గ్రామ పంచాయితీలలో 2206 పోలింగ్ కేంద్రాలలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహించేదుకు ప్రతి మండలానికి సూమరు 200 చొప్పున 2000 మంది పోలీస్ సిబ్బందితో ప్రతి మండలానికి ఒక డియస్పి స్థాయి అధికారి పర్యవేక్షణలో రూట్ లుగా విభజించి ఎలాంటి సమస్యలు తలెత్తిన తక్షణమే అక్కడికి చేరుకునుని పరిష్కరించుటకు సీఐ,ఎస్.ఐ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్,స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యాత్మక, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి,నిఘా కట్టుదిట్టం చేయడం జరిగిందన్నారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన,రౌడీ షీటర్లు, ట్రబుల్ మంగార్స్ ను బైండవర్ చేయడం జరిగిందని అన్నారు.గ్రామాల్లో ఎన్నికల సమయంలో ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు,శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన, గొడవలు, అల్లర్లు సృష్టించిన ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదని వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే జరిగిన ఎన్నికల్లో గొడవలకు పాల్పడిన మిగతా 2లో

# పంచాయతీ ఎన్నికలలో బాధ్యతగా ఓటేయాలి

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**హుజూర్ నగర్, డిసెంబర్ 16 (జనంసాక్షి):** ప్రతి ఒక్కరూ పంచాయతీ ఎన్నికలలో బాధ్యతగా ఓటేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు. మంగళవారం హుజూర్ నగర్ మండలం వేపలసింగారంలో ఏర్పాటు చేసిన ఎకో ఫ్రెండ్లీ పోలింగ్ కేంద్రాలను, మేళ్లచెర్వు లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మూడో విడత పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సామాగ్రితో సిబ్బంది ఇప్పటికే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడం జరిగిందని, ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది, ప్రజలు సహకరించాలని కోరారు. పోలింగ్ సమయంలో ఎలాంటి తప్పులు దొరలకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని, పటిష్ట బందోబస్తు మధ్య ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించాలని సూచించారు. వేపల సింగారం గ్రామంలో 14 వార్డులలో 4,396 మంది ఓటర్లు అలాగే మేళచెరువు గ్రామంలో 16 వార్డులలో 10,657 మంది ఓటర్లు ఉన్నారని, ఓటు వేసేవారు ఓటు వేసేందుకు వచ్చిన వారికి అన్ని మౌలిక వసతులు కల్పించాలని, దివ్యాంగుల కొరకు వీల్ చైర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, ఎంపీడీవో సుమంత్ రెడ్డి, అస్గర్ అలీ, తహసిల్దార్లు కవిత, రాజేందర్ రెడ్డి, ఎంపీఓ లావణ్య, పంచాయత్ సెక్రెటరీలు ప్రవీణ్, ఫరీద్, ఆర్వో లు, ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.

మధిర మున్సిపల్ కార్యాలయాన్ని

# ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ సీఎం

**సిబ్బంది, విధులు, నూతన కార్యాలయం భవన నిర్మాణం వివరాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం**




**మధిర, డిసెంబర్ 16 (జనంసాక్షి):** డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మంగళవారం మధిర మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్పంచుల అభినందన సభ అనంతరం ఆయన నేరుగా మున్సిపల్ కార్యాలయానికి వెళ్లారు. మున్సిపల్ కమిషనర్, కార్యాలయ సిబ్బందితో పలు అంశాలు చర్చించారు. మున్సిపల్ కార్యాలయం మొత్తం డిప్యూటీ సీఎం కలియ తిరిగారు. ప్రభుత్వ సిబ్బంది, కాంట్రాక్టు సిబ్బంది ఎంతమంది ఉన్నారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టు సిబ్బంది కి వేతనాలు ఎక్కడినుంచి చెల్లింపులు జరుగుతున్నాయి వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన కింద వచ్చిన దరఖాస్తులు వాటిని పరిష్కరిస్తున్న తీరును డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత నూతన మున్సిపల్ కార్యాలయం భవన నిర్మాణానికి సంబంధించిన మ్యాప్ ను ఇంజనీరింగ్ అధికారులతో పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యాలయం పరిసరాల్లో పరిశుభ్రతను పరిశీలించారు.

### ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే

# చట్టపరమైన చర్యలు



**హుజూర్ నగర్, డిసెంబర్ 16 (జనంసాక్షి):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎవరైనా ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హుజూర్ నగర్ సిఐ చరమంద రాజు అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తిగా శాంతియుతంగా జరగడం కోసం హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలో గల 5 పోలీస్ స్టేషన్ల గ్రామాలలో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ లు, గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే 118 పోలింగ్ కేంద్రాల వద్ద అమల్లో ఉన్నాయని సీఐ ప్రజలకు తగు సూచనలు చేశారు. మంగళవారం ఈ సందర్భంగా సీఐ చరమంద రాజు మాట్లాడుతూ గ్రామాల్లో 144 సెక్షన్ అమలు ఉన్నందున ప్రజా శాంతి భద్రతకు భంగం కలిగే అవకాశమున్న సందర్భాల్లో 144 సెక్షన్ ప్రకారం ఒక ప్రాంతంలో నలుగురు, అంతకంటే ఎక్కువ మంది గుంపుగా గుమికూడడం, ఆయుధాలతో తిరగడం, ఉద్రిక్తత రేకెత్తించే కార్యకలాపాలు నిర్వర్తించడం నిషేధం. అదేవిధంగా గ్రామపంచాయతీల్లో గల పోలింగ్ కేంద్రాలలో గల 100 మీటర్ల, 200 మీటర్ల గీత దాటి ఎవ్వరు రాకూడదు. ఈ ఆదేశాల ఉల్లంఘనపై భారత దండ నిబంధనల సెక్షన్ 188 కింద కేసులు నమోదు చేయబడుతూ, శిక్షకు గురికావాల్సి ఉంటుంది. 30 పోలీస్ యాక్ట్ నిబంధనలు పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 ప్రకారం జిల్లా ఎస్పీ / డీఎస్పీ ప్రజా సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించే సమయం, మార్గం, షరతులను నిర్ణయించే అధికారం కలిగి ఉంటారు. పెద్ద ఎత్తున ర్యాలీలు, మిచింగ్‌లు, మైక్ సెట్లు మొదలైనవాటికి ముందస్తుగా పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. అనుమతి లేకుండా లేదా విధించిన షరతులను ఉల్లంఘిస్తూ నిర్వహించే సభలు, ఊరేగింపులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఆదేశాలను పాటించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించే వ్యక్తులు, గుంపుల గురించి వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారమివ్వాలని, చట్టసమ్మతంగా ఓటు హక్కు వినియోగించుకొని ఎన్నికలను ప్రశాంతంగా జరపడంలో సహకరించాలన్నారు.

# సమస్యాత్మ కేంద్రాల్లో ప్రత్యేక భద్రత



వారి పైన కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలకు కట్టుబడి ఉండాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఒక్క సారి కేసులు నమోదు అయితే భవిష్యత్తులో అనేక ఇబ్బందులకు గురవుతారని అన్నారు. ప్రజలు ఎలాంటి అభద్రతా భావానికి లోను కాకుండా మీ ఓటు హక్కును వినియోగించకోవాలని ఎస్పీ సూచించారు. ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని ఐదుగురు అంతకంటే ఎక్కువ గుమికూడరాదని అన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు ఉంటాయని వాటిని పాటించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ఫోన్లు, వాటర్ బాటిల్ లు, ఇంకు బాటిల్లు, పెన్నులు, అగ్నికి సంబంధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్న డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు ఊరేగింపులకు, ర్యాలీలకు అనుమతి లేదని బాణాసంచా కాల్చడం, డీజేలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల విధులలో సిబ్బంది చేయవలసినా, చేయకూడని విధుల గురించి ముఖ్యమైన అంశాలను ప్రస్తావిస్తూ..ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా పాటిస్తూ, పూర్తి నిబద్ధతతో ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధి నిర్వహణలో ఏవైనా సమస్య తలెత్తినట్లైతే వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని ఎస్పీ స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు అన్ని శాఖలతో సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది పూర్తి పారదర్శకంగా విధులు నిర్వహించాలని, ఏ వ్యక్తికి గాని, పార్టీకి గాని మద్దతు ఇచ్చినట్లు దృష్టికి వస్తే శాఖాపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు.

# జనం మెచ్చారు.. జై జైలు పలికారు..

### ముచ్చటగా మూడోసారి సర్పంచిగా విజయం సాధించిన కారి జానయ్య గౌడ్





**కనగల్, డిసెంబర్ 16 (జనంసాక్షి)** బుడుమర్లపల్లి గ్రామ ఓటర్లు మరొక్కసారి ఆలోచన చేసి ఇతరులకు అవకాశం ఇవ్వకుండా అభ్యర్థుల అనుమానానికి తావు లేకుంటా, కక్షలకు, ఘర్షణలకు వెళ్లకుండా జనం మెచ్చి కారింగు జానయ్య గౌడ్ వైపేజై జైలు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయడం గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికలలో భాగంగా మండలం లోని బుడమర్లపల్లి గ్రామ పంచాయతీకి ఈనెల 11న ఎన్నికలు జరగగా అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థి కా రింగు సతీష్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కారింగ్ జానయ్య గౌడ్ లు ఇద్దరు పంచాయతీ ఎన్నికల బరిలో నిలిచి గ్రామ ప్రజల వద్దకు తమ యొక్క అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి ప్రయత్నించారు. గ్రామ ఓటర్లు మాత్రం మూడవసారి కూడా జానయ్య గౌడు ను ఆశీర్వదించారు. అధికార పార్టీ నాయకులు జానయ్య పై ఎన్ని అపనిందలు, ఆరోపణలు చేసిన ఓటర్లు మాత్రం జానయ్య వైపే మొగ్గు చూపారు. జానయ్య గతంలో బోయినపల్లి ఉమ్మడి గ్రామపంచాయతీ లోసిపిఎం పార్టీ తరపున మొదటిసారిగా సర్పంచ్గా గాఎన్నికలలోకి వెళ్లి గెలిచారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం గ్రామ అభివృద్ధి కోసం జానయ్య టిఆర్ఎస్ పార్టీలో చేరి గ్రామంలో మౌలిక సదుపాయాలకు కృషి చేశాడు. తదుపరి గ్రామపంచాయతీల పునర్విభజన లో భాగంగా బుడమర్లపల్లి గ్రామ పంచాయతీ గా ఏర్పాటు కావడం తోసర్పంచ్ రిజర్వేషన్ బిసి మహిళ కావడంతో అతని సతీమణి కారింగ్ పార్వతమ్మను సర్పంచిగా పోటీ చేయించి ఆమె విజయం సాధించడంలో గ్రామంలో అన్ని కులాలను సమన్వపరచు కొని గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్ళుతూ పత్యర్థు లు కంగుతినేలా బుడమర్లపల్లి గ్రామపంచాయతీపై విజయ బావుట ఎగురవేశారు. టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఉండటం, నల్లగొండ శాసనసభ్యులుగా టిఆర్ఎస్ పార్టీ కి చెందిన కంచర్ల భూపాల్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు దృఢ సంకల్పం తో గ్రామంలో ప్రతి వీధికి సిసి రోడ్ల నిర్మాణం, గ్రామపంచాయతీ కి నూతన భవనం ను నిర్మించడం, వైకుంతధామం (స్మశాన వాటిక), డంపింగ్ యార్డ్, మన ఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించడం, మంచినీటి వసతి, వీధిలైట్ల ఏర్పాట్లు లాంటి మౌలిక సదుపాయాలు కల్పించాడు. మొన్న జరిగిన ఎన్నికల లోతిరిగి సర్పంచిగా బరిలోకి నిలిచి ప్రజల వద్దకు వెళ్లి గ్రామానికి తను చేసిన పనులను వివరించడమే కాకుండా చేయబోయే పనులను కూడా చెప్పుకుంటూ , మరొకసారి ఆశీర్వదిస్తే అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తానని ఓటర్ల ను అభ్యర్థించారు.

## కమ్యూనిస్టు దిగ్గజం మూరగుండ్ల కన్నుమూత



**తుంగతుర్తి డిసెంబర్ 16 (జనంసాక్షి)** తుంగతుర్తి ప్రాంతంలో దొరలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించిన కమ్యూనిస్టు దిగ్గజం మూర గుండ్ల లక్ష్మయ్య అనారోగ్యంతో కన్నుమూశారు మద్దిరాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామానికి చెందినవారు, ఇటీవల వయోభారంతో అనారోగ్యానికి గురై హైదరాబాదులో అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఈయన తుంగతుర్తి నియోజకవర్గంలో సుదీర్ఘకాలం సిపిఎం పార్టీలో పని చేస్తూ నియోజకవర్గానికి డివిజన్ కార్యదర్శిగా పనిచేస్తూ పార్టీని అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర వహించారు, ఒకవైపు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి, మల్లు వెంకట నరసింహారెడ్డి, శిష్యుడుగా ఉంటూ మల్లు స్వరాజ్యం అడుగుజాడల్లో నడుస్తూ అహర్నిశలు సిపిఎం పార్టీ అభివృద్ధికి గ్రామ గ్రామాన కృషి చేశాడు, తుంగతుర్తి జడ్పిటిసిగా, మామిళ్ల మడవ, కొత్త పెల్లి ఎంపీటీసీగా, ముకుందాపురం సర్పంచ్ గా, నూతనకల్ వైస్ ఎంపీపీ గా పని చేశారు, 2007 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీతోపొత్తులో భాగంగా తుంగతుర్తి జడ్పిటిసి గా ఎన్నికయ్యారు, అనంతరం అన్ని మండలాల్లో సిపిఎం పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తూ ప్రజాప్రతినిధులను గెలిపించేందుకు తన వంతు కృషి చేశాడు, 2018లో కొన్ని కారణాలవల్ల ఆయన సిపిఎం పార్టీ నుండి బయటకు వచ్చి సిపిఐ పార్టీలో చేరారు, తాను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి శ్వాస వరకు ఎర్రజెండా నీడలో పనిచేశారు, నిత్యం ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తూ భూస్వాముల కబంధహస్తాల్లో ఉన్న భూములను విడిపించి పేద రైతుల పట్టాల కోసం నిరంతరం పోరాటాలు చేశారు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు, ఆయన మృతికి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా సమితి గౌరవ అధ్యక్షులు కొప్పోజు సూర్యనారాయణ. వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లు ప్రసాద్, దొడ్డ వెంకటయ్య, కంబాల శ్రీనివాస్, మామిడి నరసయ్య, జక్కుల రమేష్, శ్రీకాంత్, పాపిరెడ్డి, తుంగతుర్తి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ సంతాపం వ్యక్తం చూశారు

## ఘనంగా ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు



**సూర్యాపేట(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం మధ్యాహ్నం ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారికి తిరుమంజన సభను నిర్వహించిన అర్చక బృందం పట్టణంలోని వాణిజ్య భవన్ సెంటర్ కు అమ్మవారిని తీసుకువచ్చి, అక్కడి నుండి మేళతాళాలతో భజనలతో కీర్తనలతో అమ్మవారిని పల్లకి సేవగా ఆలయానికి చేర్చారు. అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారిని ప్రతిష్టించి స్వామివారికి, అమ్మవారికి అష్టోత్తర శతనామార్చనలు నిర్వహించారు. అమ్మవారు అందించిన తిరుప్పావై పాశుర పఠనం నిర్వహించారు. ఆండాళ్ గోష్ఠి సభ్యులు మంగళ హారతులు సమర్పించి తన్మయత్వం పొందారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమ వైభవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాల ఆచార్యులు భక్తులకు తెలియజేశారు. కార్యక్రమంలో అర్చకులు శ్రీహరి ఆచార్యులు, సంకర్షణ ఆచార్యులు, ఫణి కుమార్ ఆచార్యులు, నరసింహచార్యులు, రామానుజాచార్యులు, కార్యనిర్వాహణ అధికారి వై.శ్రీనివాసరెడ్డి, బజ్జూరి కృష్ణయ్య,గజ్జల రవీందర్, మాధవరావు, మంజుల, అరుణ, కవిత, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో భాగంగా విద్యుత్ అధికారులు వార్డుల పర్యటన

### విద్యుత్ వినియోగదారుల సమస్యలను తెలుసుకుంటున్న ఏజీఎం బాలస్వామి

**భువనగిరి, డిసెంబర్ 16 (జనంసాక్షి)**
భువనగిరి పట్టణంలో ఈరోజు 10వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో ప్రజా పాలనలో భాగంగా విద్యుత్ వినియోగదారుల యొక్క సమస్యలను ప్రత్యేకంగా విద్యుత్ అధికారులు వార్డు పర్యటనలు చేపట్టి విద్యుత్ సమస్యలను తెలుసుకొని వెంటనే పస్కరిస్తున్నామని ఏజీఎం బాలస్వామి డి ఈ ని అభినందిస్తున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి 10వ వార్డు మాజీ కౌన్సిలర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో విద్యుత్ అధికారులు ప్రజల వద్దకే వచ్చి వినియోగదారుల సమస్యలను తెలుసుకొని వేణు వెంటనే పరిష్కరిస్తూ మరి ముఖ్యంగా విద్యుత్ వైర్లకు చెట్లు తగలకుండా వెంటనే తొలగించడం మరియు లూస్ లైన్ ల సమస్యను పరిష్కరించడం కోసం మధ్యలో స్తంభాలను ఏర్పాటు చేయించి విద్యుత్ వైర్లు వేలాడకుండా చేస్తున్నారని మరి ముఖ్యంగా హౌసింగ్



బోర్డ్ లో అండర్ గ్రౌండ్ విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయాలని ఏటీఎం బాలస్వామి గారిని స్థానిక మాజీ కౌన్సిలర్ ప్రమోద్ కుమార్ విజ్ఞాపన చేయడం



జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడి ఆనంద్ రెడ్డి, ఏం సాయి కృష్ణ, మాజీ కౌన్సిలర్ ఈరపాక నరసింహ,మాటూరు బాలేశ్వర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

### ప్రజా ప్రతినిధి పదవిని గ్రామ సమగ్రాభివృద్ధికై

## పోరాట ఆయుధంగా మార్చాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్







**భువనగిరి, డిసెంబర్ 16(జనంసాక్షి)**
నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు తమ పదవిని గ్రామ సమగ్రాభివృద్ధికై పోరాట ఆయుధంగా మార్చాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ సూచించినారు. భువనగిరి సుందరయ్య భవన్ లో మండలంలో నూతనంగా ఎన్నికైన సిపిఎం పార్టీకి చెందిన చీమలకొండూర్ సర్పంచ్ పల్లెర్ల అంజయ్య, అనాజిపురం సర్పంచ్ రాయపురం సురేష్ మరియు వార్డు సభ్యులు ఏదునూరి కళ్యాణి, నోముల జ్యోతి, ఆకుల హేమలత లను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సన్మానం చేసి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సిపిఎం అభ్యర్థులకు ఓటు వేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కూలీ, భూమి, ఉపాధి, సంఘటిత, ఆ సంఘటిత కార్మికుల సమస్యల పైన, రైతుల సమస్యల పైన, వ్యవసాయ కార్మికుల సమస్యలపై, ప్రజల సమస్యల పైన, పాలకులు అవలంబిస్తున్న విధానాల పైన నిర్వహించిన పోరాటాలను గుర్తించి ప్రజలు జిల్లా వ్యాప్తంగా సర్పంచులుగా, ఉప సర్పంచ్ గా, వార్డు సభ్యులుగా సిపిఎం అభ్యర్థులను గెలిపించారని అన్నారు. గెలిచిన ప్రజా ప్రతినిధులు ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి అయ్యేవిధంగా కృషి చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి ప్రణాళికల అమలు కోసం, అభివృద్ధి కోసం తగిన నిధులు గ్రామపంచాయతీలకు కేటాయించి విడుదల చేయాలని సూచించినారు. ప్రధానంగా గ్రామాలలో రోడ్లు, విద్యుత్తు, వీధి లైట్లు, డ్రైనేజీ, మంచినీరు లాంటి మౌలిక సమస్యలపై కేంద్రీకరణ ఎక్కువ ఉండాలని అన్నారు. ఇంకా గ్రామాలలో ఇండ్లు, ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, రేషన్ కార్డు లాంటి సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని వాటిని కూడా పరిష్కరించే విధంగా ప్రజాప్రతినిధులు పనిచేయాలని జహంగీర్ సూచించినారు. ఈ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ అధ్యక్షత వహించగా ఇంకా కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, పార్టీ సీనియర్ నాయకులు గద్దె నర్సింహ, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, అన్నం పట్ల కృష్ణ, కొండమడుగు నాగమణి, అనాజిపురం మాజీ సర్పంచులు బొల్లెపల్లి కుమార్, గునుగుంట్ల కల్పన, ఏదునూరి ప్రేమలత, సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, కొలుపుల వివేకానంద మండల కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, అనాజిపురం శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్, చీమల కొండూరు శాఖ కార్యదర్శి బోడ అంజనేయులు, నాయకులు దయ్యాల మల్లేష్, కొత్తపల్లి పద్మ , రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



### సమస్యాత్మక గ్రామాలకు

## సందర్శించిన సీపీ

- నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- విజయోత్సవాలను అనుమతి లేదు - సీపీ

**కారేపల్లి, డిసెంబర్ 16 (జనంసాక్షి) :**
మూడో విడుత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సింగరేణి మండలం లోని సమస్యాత్మక గ్రామాలను ఖమ్మం సీపీ సునిల్ దత్ మంగళవారం సందర్శించారు. కారేపల్లి, భాగ్యనగర్తండా గ్రామాలలో పర్యటించారు. కారేపల్లి హైస్కూల్. భాగ్యనగర్తండా ఉన్నత పాఠశాలలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను సీపీ పరిశీలించారు. ఎన్నికల అధికారులతో మాట్లాడారు. ప్రశాంత వాతావరణ లో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరు సమన్వయం పాటించాలని కోరారు. శాంతియుత ఎన్నికల నిర్వాహణకు అభ్యర్థులు, స్థానిక ప్రజలు, రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ యాక్ట్ అమలులో ఉన్నందున గెలుపొందిన వారి విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీపీ వెంట ఖమ్మం రూరల్ ఏసీపీ, సింగరేణి సీఐ సాగర్, ఎస్సై బైరు గోపి, నవిత తదితరులు ఉన్నారు.

### డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్



**కారేపల్లి, డిసెంబర్ 16 (జనంసాక్షి) :**
గ్రామపంచాయతీ మూడోవిడుత ఎన్నికల జరుగుతున్న సింగరేణి మండలంలో పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థలు) శ్రీజ మంగళవారం సందర్శించారు. కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ను సందర్శించిన ఆమె పోలింగ్ అధికారుల హాజరు, సామాగ్రి పంపిణిపై ఆరా తీశారు. పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది, అధికారులను తరలింతటానికి ఏర్పాట్లపై స్థానిక అధికారులతో చర్చించారు. పోలింగ్ ఆఫీసర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్లను ఆదేశించారు.




### కెనరా బ్యాంక్ సేవలు నిలిచిపోవడంతో

## ఖాతాదారుల నిరసన

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 16(జనంసాక్షి):**
రెండు రోజులుగా సాంకేతిక సమస్య కారణంగా కెనరా బ్యాంక్లో లావాదేవీలు నిలిచిపోయాయి. దీంతో బ్యాంకు సేవలు అందకపోవడంతో అసహనం వ్యక్తం చేసిన ఖాతాదారులు బ్యాంకు ముందు రోడ్డుపై నిరసనకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బ్యాంక్ మేనేజర్తో మాట్లాడారు. ఈ సందర్భంగా మేనేజర్ వివరాలు వెల్లడిస్తూ, శుక్రవారం నుండి బ్యాంకులో ఉపయోగిస్తున్న రూటర్ పాడైపోవడంతో ఆన్లైన్ సేవలు పూర్తిగా నిలిచిపోయినట్లు తెలిపారు. అనంతరం శని,ఆదివారాలు సెలవులు కావడంతో సమస్యను సరిచేయడంలో ఆలస్యం జరిగిందన్నారు. సోమవారం ఇంజనీర్ వచ్చి రూటర్ మరమ్మతులు చేపడుతున్నారని, సోమవారం మధ్యాహ్నం వరకు బ్యాంకు సేవలు పూర్తిస్థాయిలో పునరుద్ధరించబడతాయని ఖాతాదారులకు హామీ ఇచ్చారు. ఈ వివరణతో ఖాతాదారులు శాంతించి తమ నిరసనను విరమించారు.

### ఘనంగా మాజీ ఎమ్మెల్యే

## గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలను మంగళవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కల్లెట్లపల్లి శోభన్ బాబు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ జనరల్ ఆఫీస్ హాస్పిటల్ లో రోగులకు, వారి సహాయకులకు అల్పాహారం అందించారు.ఆయా కార్యక్రమాలను ప్రారంభించి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ సేవలను కొనియాడి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్లు కల్లెట్లపల్లి శోభన్ బాబు, ముదిరెడ్డి అనిల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ తాహెర్ పాషా, నాయకులు అమరవాది శ్రవణ్, రామచంద్రారెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్‌లు

# 18 మంది ఏకగ్రీవం

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 16 (జనంసాక్షి):**
మండలంలో మొత్తం 21 గ్రామపంచాయతీలు ఉండగా, వాటిలో 18 గ్రామపంచాయతీలలో ఉప సర్పంచ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అనంతరం గ్రామాల్లో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో అంతమ్మగూడెం బండ మురహరి, భీమనపల్లి గంగాదేవి గురవయ్య, దంతూర్ బింగి పూజ , దేశ్ ముఖి నూకల అశోక్, ధర్మారెడ్డి పల్లి కొమిరె కిరణ్ కుమార్ , దోతిగూడెం బద్దం వెంకట్ రెడ్డి , గౌస్ కోండ వాకిటి బాల్ రెడ్డి ,జగత్ పల్లి బొబ్బల జైపాల్ రెడ్డి ,జలాల్పూర్ కేసరం మధుసూదన్ రెడ్డి ,జూలూరు దాసరి నర్సింహ , కనుముక్కుల పడమటి మహిపాల్ రెడ్డి , కప్రాయిపల్లి మార్గం వెంకటేష్, పెద్దగూడెం శేఖర్ రెడ్డి , పెద్దరావుల పల్లి వరకాల భానుచందర్, పిలాయిపల్లి బందారపు లక్ష్మయ్య, రామలింగం పల్లి రామావత్ రాజు నాయక్ , శివారెడ్డి గూడెం చిలుకుల సంతోష్, వంకమామిడి బొమ్మగోని పరమేష్ ఎన్నికయ్యారు. మిగిలిన గ్రామపంచాయతీలలో ఉప సర్పంచ్‌ల ఎంపిక ప్రక్రియ త్వరలో పూర్తికానుంది. నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్‌లు గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.

## నిలిచిపోయిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను వెంటనే ప్రారంభించాలి

### మాజీ ఎంపీపీ, తాటికొండ సీతయ్య



**తుంగతుర్తి డిసెంబర్ 16 (జనంసాక్షి)**
గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తుంగతుర్తిలో మంజూరైన వంద పడకల నిలిచిన ఆసుపత్రి భవన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య అన్నారు, మంగళవారం టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఆసుపత్రి భవనం ముందు నిరసన వ్యక్తం చేసి నిలిచిపోయిన భవన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేసి తమ నిరసన వ్యక్తం చేశారు, గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తుంగతుర్తికి వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం 45 కోట్లు రూపాయలు మంజూరు చేసి అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ శంకుస్థాపన చేశారని అన్నారు, అనంతరం జరిగిన ప్రభుత్వ మార్పుతో గెలిచిన ఎమ్మెల్యే మందుల సామేలు మళ్లీ భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారని అన్నారు, ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోయాయని అన్నారు, సంబంధిత కాంట్రాక్టర్ నిధులు విడుదల కావడం లేదని నిర్మాణ పనులు ఆపివేశాడని అన్నారు, ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు చొరవచూపి నిధులు మంజూరు చేసి వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్. దొంగరి శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్. రమేష్. వెంకన్న. నూతన సర్పంచ్ లు తప్పేట్ల యెల్లయ్య. మాతంగి కర్ణాకర్. మేడుదల రమేష్. చింతకుంట్ల మనోజ్. మరియు ఉప సర్పంచులు. మండల నాయకులు మట్టిపెల్లి వెంకట్. కడారి దాసు వీరోజీ నాయక్, రాములు నాయక్.. బర్ల సోమన్న. గుడిపాటి వీరయ్య. మల్యాలా రాములు. మల్లెపాక రాములు. ఎస్.కె జూనీ. మరియు వార్డు సభ్యులు అన్ని గ్రామాల అధ్యక్షులు. ముఖ్యనాయకులు పాల్గొన్నారు..

## పోలింగ్ నిర్వహణకు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### కొండమల్లేపల్లి ఎస్ఐ అజ్మీరా రమేష్




**కొండమల్లేపల్లి, డిసెంబర్ 16 (జనంసాక్షి):**
సర్పంచ్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, పోలింగ్ నిర్వహణకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని క్షణికావేశంతో గొడవలకు దిగి కేసుల పాలు కావద్దని ఎస్ఐ అజ్మీరా రమేష్ పోటీలలో ఉన్న అభ్యర్థులకు గ్రామ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీలో ఉన్న అభ్యర్థులు ఓటర్లు ఏజెంట్లు ఎన్నికల అధికారులకు పోలీసులకు పూర్తిగా సహకరించాలన్నారు. ఆయా పార్టీల నాయకులు తమ శ్రేణులకు, కార్యకర్తలకు ఎన్నికల నియమ నిబంధనలపై పూర్తిగా అవగాహన కల్పించి గొడవలకు తావు లేకుండా చూడాలన్నారు. పోలింగ్ రోజు పార్టీ నాయకులు తమ కండువాలు ధరించి పోలింగ్ కేంద్రాల వద్దకు రావద్దని చెప్పారు. పోలింగ్ సమయంలో అనవసర గొడవలకు దిగినా ఎన్నికల నియమావళి ఉల్లంఘించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదన్నారు. పోలింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు పూర్తి చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను బెదిరించడం, డబ్బు, మద్యం పంపిణీ చేయడం, గుంపులుగా తిరగడం వంటి ఎన్నికల నిబంధనలకు విరుద్ధమైన చర్యలను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఓటర్లు నిర్భయంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల రోజు గొడవలు సృష్టించాలని ప్రయత్నం చేసినా, సామాజిక మాధ్యమాలలో విద్వేషపూరిత తప్పుడు ప్రచారాలు చేసినా అటువంటి వారిపై కేసులు నమోదు చేసి రౌడీషీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత నియమాలు కచ్చితంగా పాటించాలని పోలింగ్ బూతులోకి ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లు, కెమెరాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లడం వాటితో ఫోటోలు వీడియోలు చిత్రీకరించడం పూర్తిగా నిషేధం అన్నారు. కౌంటింగ్ అనంతరం ఎటువంటి ర్యాలీలకు, విజయోత్సవ సంబరాలకు అనుమతి లేదన్నారు. గెలిచిన, ఓడిన అభ్యర్థులు ఎవరి ఇళ్లకు వారు వెళ్లిపోవాలని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలను పాటించాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా సహించేది లేదన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల అధికారులకు పోలీసులకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు మాజీ ఎమ్మెల్యే సత్కారం

**హాలియా, డిసెంబర్ 16 జనం సాక్షి:**
నిడమానూరు మండలం ఊట్కూర్ గ్రామ పంచాయతీలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా కుర్మేటి వసుమతి నర్సింహ గెలుపొందిన సందర్భంగా నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు మంగళ వారం నోముల భగత్ కుమార్ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వార్డు సభ్యులు చింతపల్లి నవీన్, బాషపాక విజయ్, నర్సింగ్ మమత మహేష్, ఉప్పరి ఓం కారం లను కూడా అభినందించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు ఐక్యంగా పనిచేసి ప్రజల ఆశయాలను నెరవేర్చాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొల్లం రవి, మాజీ ఎంపీటీసీ బత్తిని నరేందర్, పాక్స్ డైరెక్టర్ కేశబోయినా జానయ్య గౌడ్, నర్సింగ్ లచ్చయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బోల్లేపల్లి వెంకటేశం, నర్సింగ్ రవి, పాములోజు నర్సింహ చారి, భీమనపల్లి శ్రీనివాస్, నర్సింగ్ మహేష్, బాషపాక సాగర్, బత్తిని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాగడప బిఆర్ఎస్ సర్పంచ్‌కు మాజీ ఎమ్మెల్యే సత్కారం

**హాలియా, డిసెంబర్ 16 జనంసాక్షి:**
త్రిపురారం మండలం, రాగడప గ్రామ పంచాయతీలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా షేక్ సఫియా బేగం జానీ గెలుపొందిన సందర్భంగా నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ మంగళవారం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు.



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే గాదరి జన్మదిన వేడుకలు

### నూతనంగా ఎన్నికైన సర్పంచులకు సన్మానం






**తుంగతుర్తి డిసెంబర్ 16 (జనంసాక్షి) :**
మండల కేంద్రంలో మంగళవారం మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ మేరకు కేకును కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు, ఈ సందర్భంగా మొదటి విడత నిర్వహించిన స్థానిక ఎన్నికలలో సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు గా ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, టిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్, దొంగరి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, రమేష్, వెంకన్న, నూతన సర్పంచులు తప్పెట్ల ఎల్లయ్య, చింతకుంట్ల మనోజ్, మేడ్డల రమేష్, ఉప సర్పంచ్లు, మండల నాయకులు మట్టపల్లి వెంకట్, కడారి దాసు, వీరోజి నాయక్, రాములు నాయక్, బర్ల సోమన్న, గుడిపాటి వీరయ్య, మల్యాల రాములు, తోపాటు వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.




# జనంసాక్షి ఎఫెక్ట్!

## పొంచి ఉన్న ప్రమాదానికి స్పందించిన అధికారులు?

**సెల్ టవర్ను తొలగించడంతో ప్రజానీకం ఆనందం!**

**జనం సాక్షి పత్రికకు అభినందనలు తెలుపుతున్న ప్రజలు**



**అన్నపురెడ్డిపల్లి డిసెంబర్ 16 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం లోని అన్నపురెడ్డిపల్లి పట్టణ సమీపంలో గత కొన్నాళ్లుగా నిరుపయోగంగా ఉన్న సెల్ టవర్ పై విద్యుత్ అధికారులు ఏర్పాటు చేసిన 130.11 కెవి వైర్లను ఏర్పాటు చేయడంతో జనం సాక్షి పత్రిక ఈనెల 12వ తారీఖున పొంచి ఉన్న ప్రమాదం అంటూ ఒక శీర్షికను విడుదల చేయడంతో స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు మంగళవారం యంత్రాలతో సెల్ టవర్ను తొలగించి విద్యుత్తు లైన్లను మార్చడంతో పట్టణం వాసులో ఆనందం వ్యక్తం చేస్తున్నారు అంతేకాకుండా హై టెన్షన్ వైర్లను దిశ మార్చడంతో పట్టణ ప్రజానికం కొంత ఊపిరి పీల్చుకోవడం జరిగింది. ఇటువంటి ప్రమాదా లను గుర్తించి ప్రజలకు ప్రభుత్వా నికి వారధిగా పనిచేస్తున్న పత్రికల పనితనాన్ని పలువురు ప్రశంసిస్తున్నారు ప్రభుత్వంలో చలనం తీసుకు రావాలంటే పత్రికలలో దమ్మున్న కథనాలను ప్రజా ప్రతినిధులు ప్రచురింప జేయాలని రాష్ట్రంలోని ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభంగా మీడియాని పోల్చడం జరుగుతుందని ఇటువంటి విధానానికి ఇటువంటి కథనాలే మూలధారమని ఇప్పటికైనా అధికారులు పత్రికల్లో ప్రచురించటం కంటే ముందుగానే మేల్కొలవ్వాలని పట్టణం వాసులు అధికారులకు చురకలంటిస్తున్నారు.



## బోదులబండ సర్పంచ్ విజయం పాలేరు గర్వకారణం : దయాకర్ రెడ్డి

**ఖమ్మం , డిసెంబర్ 16 (జనంసాక్షి)**
ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్గా ఎన్నికైన కట్టెకోల నాగార్జున మంగళవారం మంత్రి పొంగు లేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి నాగార్జునను శాలువాతో సత్కరించి హృదయ పూర్వకంగా అభినందించారు. ఇప్పటివరకు జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అత్యధికంగా 1505 ఓట్ల మెజారిటీ సాధించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో నాగార్జున నిరూపించారని దయాకర్ రెడ్డి ప్రశంసించారు. ఈ ఘన విజయం పాలేరు నియోజకవర్గానికి, ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి గర్వకారణమని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజాసేవలో నాగార్జున ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొడాలి గోవింద్ రావు, మీసా నాగేశ్వరరావు, మీసా ముత్తయ్య, పొట్టపింజర రవి, ఎస్.కె. ఖాజామియా, అహ్మద్, అనంతు కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## 2024 మార్చి తర్వాత రిటైర్ అయిన ఉద్యోగులకు పెన్షనరీ బెనిఫిట్స్ని వెంటనే విడుదల చేయాలి

**తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ లిజిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్ గోపీచంద్ , కళ్యాణం నాగేశ్వరావులి డిమాండ్..**



**మధిర డిసెంబర్, 16 (జనంసాక్షి):**
2024 మార్చి తర్వాత పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రావలసిన పెన్షనరీ బకాయిలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్. గోపీచంద్ కళ్యాణం నాగేశ్వరావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక క్లబ్ కాంప్లెక్స్ ఆవరణలో టి సాంబయ్య అధ్యక్షతన ఆ సంఘ ఏడవ మహాసభలకు వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. పెన్షనర్లకు రావలసిన వారి సర్వీస్ కాలంలో పొదుపు చేసుకున్న జిపిఎఫ్, టీఎస్ జిఎల్ఐ, ఈ ఎల్ ఎన్కాష్మెంట్, కమ్యూటేషన్, గ్రాట్యూటీ వెంటనే చెల్లించాలన్నారు. నగదు రహిత వైద్యం అందించాలని , వేతన సవరణ నివేదిక ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను వెంటనే చెల్లించాలన్నారు. 398 రూపాయల వేతనంతో పనిచేసిన ప్రత్యేక ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంటు మంజూరు చేయాలని, ఈపీఎఫ్ పెన్షనర్లకు కనీస పెన్షన్ 9000 రూపాయలు చెల్లించాలని, కోల్ మైన్స్ పెన్షనర్లకు 15000 పెన్షన్ చెల్లించాలని ఈ మహాసభల సందర్భంగా తీర్మానించారు.

**నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కి సన్మానం:**
మూడు దశాబ్దాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి ప్రస్తుతం టిఎపిఎపిఆర్ సభ్యునిగా కొనసాగుతూ మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో లిమహాదేవపురం సర్పంచిగా ఎన్నికైన వాసిరెడ్డి నాగేశ్వరావులిను ఈ మహాసభ సందర్భంగా ఘనంగా సన్మానిం చారు. ఈ మహాసభలో లిమధిర డివిజన్ ప్రధాన కార్యదర్శి మీరా ఖాన్, గౌరవాధ్యక్షులు టిఆంజనేయులు, డివిజన్ నాయకులు ఆర్లక్ష్మణ్ రావు , పి వెంకట్రావు, బిసుబ్బరాజు, ఎం ఆశీర్వాదం, బిశేషగిరిరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మండితోక లత , డి భాస్కరరావు, కే కృష్ణారావు, కే బాబురావు, వై పున్నారెడ్డి, సిహెచ్ వెంకట్రావు, పి సాంబశివరావు, డి కృష్ణయ్య, ఎండి సలీం, బి రాజారావు, ఎం కస్తూరిబాయ్ , పి కృష్ణరాణి, వై జ్యోతి, సాజీరా బేగం,వి సీతారామమ్మ , వి స్వతంత్ర, సిహెచ్ అరుణ్ కుమారి, ఈ దేవమణి, జి బాబురావు , వెస్లీ, అర్లప్పలి మొదలగు వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రామడుగు బిఆర్ఎస్ సర్పంచ్కు మాజీ ఎమ్మెల్యే భగత్ శుభాకాంక్షలు..

**హాలియా, డిసెంబర్ 16 జనంసాక్షి:**
అనుముల మండలం, రామడుగు గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా మజ్జిగపు నర్సిరెడ్డి గెలుపొందిన సందర్భంగా నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. రామడుగు గ్రామంలో బిఆర్ఎస్ మరింత బలపడేందుకు నాయకత్వం సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



## టీవీ9 రజినీకాంత్ తండ్రి మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

**ఖమ్మం , డిసెంబర్ 16 (జనంసాక్షి)**
టీవీ9 మేనేజింగ్ ఎడిటర్ వెల్లలచెరువు రజినీకాంత్ తండ్రి సాంబశివరావు మృతి పట్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. సాంబశివరావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడికి ప్రార్థిస్తూ..ఈ విషాద సమయంలో రజినీకాంత్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## టీడబ్ల్యూజేఎఫ్ మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించిన కలెక్టర్

**20న మహాసభల విజయవంతానికి యూనియన్ నేతల పిలుపు**




**ఖమ్మం టౌన్ (జనంసాక్షి)**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా మూడో మహాసభల పోస్టర్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు కలెక్టర్ ను మహాసభలకు ఆహ్వానించారు. కలెక్టర్ సుముఖత వ్యక్తం చేశారు. ఈ నెల 20న ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించే ఖమ్మం జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయాల్సిందిగా యూనియన్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అడ్ హక్ కమిటీ సభ్యులు సయ్యద్ ఖదీర్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం 9 గంటలకు మహాసభలు ప్రారంభమవుతాయని తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నికరంగా పోరాడేది టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ ఉపాధ్యక్షుడు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు దువ్వ సాగర్, కూరాకుల గోపి, ఆవుల శ్రీనివాస్, కొత్త యాకేష్, మానుకొండ రవి కిరణ్, పత్తి శ్రీను మధుశ్రీ, గణేష్, అర్షద్ తదితరులు ఉన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించండి

❑ ప్రతి నిమిషం అప్రమత్తంగా ఉండాలి ❑ పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ ❑ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్



**కల్లూరు డిసెంబర్ 16(జనంసాక్షి)** మండలంలో 17వ తేదీ బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగే విధంగా ప్రతి నిమిషం అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల విధులు నిర్వహించాలని విధులకు హాజరైన సిబ్బందిని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆదేశించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ విధులు నిర్వహించే అధికారులకు ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమం మంగళవారం ఎన్నికల సహాయ అధికారులు ఎండిఓ డి.చంద్రశేఖర్ ఎంపీఈఓ పరిమి రాజారావు, తాహసిల్దార్ పులి సాంబశివుడు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని పరిశీలించడానికి వచ్చిన కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ ప్రక్రియ జరిగేటప్పుడుకానీ కౌంటింగ్ జరిగేటప్పుడు కాని సెల్ ఫోన్ లో వీడియో తీసు కోవాలని ఆదేశించారు. ఎక్కడ తప్పిదం జరిగిందో తెలుసుకోవటానికి అది ఉపయో గపడుతుందన్నారు. ప్రతి ఓటర్ ని క్షుణ్ణంగా పరిశీలించి ఓటింగ్ నిర్వహించాలని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రతి ఓటు విలువైందని ఎలాంటి పొరపాటు జరిగిన గొడవలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. సిబ్బంది పరంగా మీరు ఎలాంటి తప్పిదాలకు తావివ్వకుండా మండలంలో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించాలని ఆదేశించారు. మండలంలో మొత్తం 23 గ్రామపంచాయతీలో 214 వార్డులు ఉన్నాయి.రెండు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా మూడు గ్రామాల్లో వార్డులన్నీ ఏకగ్రీవ అయ్యాయి. . బుధవారం 21 గ్రామపంచాయతీ సర్పంచ్ పదవులకు 160 వార్డు పదవులకు పోలింగ్ జరగనున్నది . ఎన్నికల నిర్వహణ కోసం 160 పోలింగ్ బూతులు ఏర్పాటు చేసి సుమారు 400 మంది సిబ్బందిని నియమించారు. మండలాన్ని జోన్లుగా చేసి ఎన్నికల నిర్వహణ పరిశీలకులను నియమించారు. మొత్తం మీద ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## పెన్ పహాడ్ మండల కేంద్రంలో ఘనంగా సెమీ క్రిస్మస్

❑ బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబాలి ❑ పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్



**పెన్ పహాడ్ డిసెంబర్ 16 (జనంసాక్షి) :** పెన్ పహాడ్ మండల కేంద్రంలో పాస్టర్ విజయలక్ష్మి ఆంథోనీ ఆధ్వర్యంలో వారిచర్చిలో మంగళవారం ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్స్ పంచిపెట్టారు. అనంతరం దివంగత పాస్టర్ రెంటాల ఆంథోని 3వ జ్ఞాపకార్థం నిర్వహించి ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్,సువార్త చర్చ్ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్ పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్, బిషప్ ముల్లంగి జాకబ్ రాజు హాజరై క్రీస్తు పుట్టిక గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో సూర్యాపేట గౌరవ సలహాదారులు రెవ. బొక్క ఏలీయా రాజు, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్,మండల అధ్యక్షులు రెవ. డా. డి.జాన్ ప్రకాష్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ. ఏర్పుల క్రిస్టోఫర్, జిల్లా క్రైస్తవ నాయకులు రెవ. రాజు ఉటుకూరి, పాస్టర్ కొండేటి లాజర్, పాస్టర్ యం రూబెన్,సి. హెచ్. కిరణ్ కుమార్, క్రైస్తవులు, తదితరులు పాల్గొన్నారు.

## హాజరిగూడెం బిఆర్ఎస్ అభ్యర్థులకు శుభాకాంక్షలు.



**హలియా, డిసెంబర్ 16 జనంసాక్షి:** అనుముల మండలం, హాజరిగూడెం గ్రామ పంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కూన్ రెడ్డి భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ బుర్రి వెంకటేష్ యాదవ్ మరియు వార్డు సభ్యులు విజయం సాధించిన సందర్భంగా నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు అందించిన మద్దతుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధి దిశగా ప్రజాప్రతినిధులు సమిష్టిగా పనిచేసి హాజరిగూడెం గ్రామాన్ని ఆదర్శంగా నిలపాలని ఆయన ఆకాంక్షించారు.

## స్థానిక పాలకుల భవితవ్యం

# తేలేది నేడే



### సత్తుపల్లి నియోజకవర్గంలో ఆసక్తికరపోరు

### కాంగ్రెసుకు రెబల్స్ బెడద

**పెనుబల్లి, డిసెంబర్ 16 (జనంసాక్షి)** స్థానిక ఆధిపత్యం కోసం గ్రామపంచాయతీ సర్పంచ్ పదవుల కోసం జరిగే పోరాటంలో నాయకుల భవితవ్యం నేడు తేలనుంది. సత్తుపల్లి నియోజకవర్గం లోని ఐదు మండలాల్లో మూడో విడతలో భాగంగా ఈరోజు స్థానిక ఎన్నికలు జరుగుతాయి. నామినేషన్ల నాటి నుంచి రెండు వారాలు పాటు జరిగిన విస్తృత ప్రచారంలో ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపుతారో ఈరోజు బహిర్గతం కానుంది. పంచాయతీ పదవి కైవసం చేసుకోవడానికి డబ్బు మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు పెట్టారు. ఇద్దరు రాష్ట్ర మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న సత్తుపల్లి నియోజకవర్గంలో ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. జిల్లాలో ఒకే పార్టీ నుంచి అత్యధిక రెబల్స్ పోటీ పడుతున్న నియోజకవర్గం ఇదే కావచ్చని ఎన్నికల పరిశీలకులు భావిస్తున్నారు. రాజకీయాల్లో ఉండే ఎత్తులు జిత్తులు అన్నీ గ్రామస్థాయి నేతలు కూడా ప్రదర్శిస్తున్నారు. గెలుపు కోసం ఒకరైతే,నచ్చని వారి ఓటమి కోసం మరొకరు తమ శక్తి యుక్తులు ప్రదర్శిస్తున్నారు. పక్కన తిరుగుతూనే ఒకరిపై నొకరు వెన్నుపోట్ల రాజకీయాలు చేస్తున్నారనే అనుమానాలు పడుతూ కలిసి తిరగాల్సి వస్తుందని పోటీ చేసేవారు, ప్రచారం చేసేవారు పేర్కొంటున్నారు. ఎవరిని నమ్మాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడుతుందని వాపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో చాలాచోట్ల రెబల్స్ బెడదను ఎదుర్కొంటుంది. ఎవరు గెలిచినా చివరకు కాంగ్రెస్ కండువానే కప్పు కుంటామని చెబుతున్నారు. పెనుబల్లి మండలం వి.ఎం. బంజర్ గ్రామ పంచాయతీలో నామినేషన్ అనంతరం బీఆర్ఎస్ కార్యకర్తలు కొందరు కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో, నామినేషన్ వేసిన కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి బీఆర్ఎస్ కండువా కప్పుకోవడం చర్చ నియాంసమైంది. ఇలా ఈ మండలంలో ఎన్నో చిత్ర విచిత్రాలు జరిగాయి. మండాలపాడు, లంకపల్లి, యడ్ల బంజర, చౌడవరం,టేకులపల్లి వంటి ఎన్నో పంచాయతీల్లో రెబల్స్ మధ్యనే ప్రధాన పోటీ ఉంది. మండల కేంద్రంలోని పెనుబల్లి, వి.ఎం. బంజర్ తో పాటు పాత కారాయి గూడెం,లంకపల్లి పంచాయతీల్లో దిగ్గజాల మధ్య జరిగే పోరులో విజయం ఎవరిని వరిస్తుందోనని మండల ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బీఆర్ఎస్ తరపున ప్రచారం కోసం అక్కడక్కడా కనిపించినా కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యే రాగమయి తోపాటు కాంగ్రెస్ నాయకులుమట్టా దయానంద్ అభ్యర్థుల గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు.

## టిఎన్టియుసి అనుచిత వ్యాఖ్యలను ఖండించిన ఐఎన్టీయూసీ




**బూర్గంపహాడ్ డిసెంబర్ 16 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- తెలుగుదేశం పార్టీ, టి ఎన్ టి యు సి నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నా మని రాష్ట్ర కనీస వేతన మండలి సభ్యులు ఐటిసి- పిఎస్పిడి, ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అన్నారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలతో సారపాక సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి కిషోర్ నాయక్ బరిలో నిలిచారని మిత్రపక్షాలు అందరు గెలుపుకు కృషి చేశారని, మిత్రపక్షాల నాయకులకు ధన్యవాదాలు తెలయచేశారని అన్నారు. అదేవిధంగా టిఎన్టియు సి నాయకులపై ధ్వజమెత్తారు. టిఎన్టియుసి నాయకులు మా కాంగ్రెస్ అధిష్టానానికేమో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతిస్తున్నట్లు తెలియజేస్తూనే సదరు కొంతమంది తెలుగుదేశం పార్టీ, టిఎన్టియుసి కార్మిక నాయకులు సారపాక లో గెలిచిన సర్పంచ్ అభ్యర్థి కిషోర్ శివరాం నాయక్ తమ పార్టీ అభ్యర్థని చెప్పుకుంటూ ప్రజలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. ఇది సరైన పద్ధతి కాదని టి ఎన్ టి యు సి నాయకులను హెచ్చరిస్తున్నామన్నారు. సారపాక గ్రామపంచాయతీ ప్రజలందరికీ తెలిసిన విషయమేనని, కిషోర్ శివరాం నాయక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రచారంలో పాల్గొన్న మీరు మరి ఈరోజు తెలుగుదేశం పార్టీ అభ్యర్థని చెప్పు కోవడానికి సిగ్గు లేదా అని ప్రశ్నిస్తున్నా మన్నారు. మీ కూటమి అభ్యర్థి ఉన్నప్పటికీ వారిని కాకుండా కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వటానికి ముందుకొచ్చిన మీరు ఏ స్వార్థ ప్రయోజనాల కోసం ముందుకు వచ్చారో ప్రజలకు, కార్మికులకు తెలియజేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతని చెబుతూనే మరి వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా ప్రచారం చేయటానికి మీకు సిగ్గు లేదా అని ప్రశ్నిస్తున్నామన్నారు. రాష్ట్రంలో మీ పార్టీకి దిక్కు లేక, గెలిచిన అభ్యర్థులను తమ పార్టీ అభ్యర్థులుగా చెప్పుకుంటున్న మీకు సరైన సమయంలో ప్రజలు, కార్మికులు బుద్ధి చెబుతారని తెలియజేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఉనికి లేదని కనీసం ఆఫీస్ కూడా లేదని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడైనా సరే పొత్తుల్లో భాగంగా ఎవరితోనైనా పొత్తు పెట్టుకుని ముందుకు నడుస్తుందని కేవలం ఎమ్మెల్యే ఆదేశాలతోనే ఇక్కడ కాంగ్రెస్ వర్గాలు పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకున్నాయన్నారు. రాబోయే జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో కూడా ఐ ఎన్ టి యు సి అనుబంధ సంస్థ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగానే పని చేస్తుందన్నారు. టిడిపి అభ్యర్థిని పెడతామని ప్రకటించి ఎందుకు పెట్టలేదని, రాబోయే ఎన్నికల్లో జడ్పిటిసి, ఎంపిటిసి అభ్యర్థిగా టిడిపి పెడుతుందా అని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో వైసీపీతో అనైతిక పొత్తు పెట్టుకుని ఇక్కడ అనైతిక రాజకీయాలు చేశారని, మీలాంటివారు సిగ్గులేకుండా ఇలాంటి దుష్ప్రచారం తగదని, మా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కిషోర్ శివరాం నాయక్ కి మా మద్దతు ఇచ్చి గెలిపించుకున్నామన్నారు. ఇకనైనా పద్ధతి మార్చుకొని ప్రజలకు కార్మికులకు తప్పుడు సమాచారం అందించకుండా మీ దృష్టి జరగబోవు 14వ వేతన ఒప్పందంలో పెట్టి మంచి వేతన ఒప్పందం చేయాలని, ఇప్పుడు ఉన్న ప్రమాణాల ప్రకారం వేతనం రూ. 21000/- పెరగాలని లేనిపక్షంలో కార్మికుల నుండి తిరుగుబాటు తప్పదని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఐఎన్టీయూసీ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చల్లా వెంకటనారాయణ, గొల్లమూరి చంద్రశేఖర్ రెడ్డి, బి శ్రీనివాసరావు, జక్కుల శీను, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్



- బీఆర్ఎస్ లో చేరిన బోగారం గ్రామ కాంగ్రెస్ నాయకులు
- గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- నూతన సర్పంచ్ సాయికుమార్ ఆధ్వర్యంలో సుమారుగా 300 మంది భారీ చేరికలు

**రామన్నపేట, డిసెంబర్ 16 (జనంసాక్షి):** రామన్నపేట మండలంలో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. మండలంలోని బోగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సుమారుగా 300 మంది ఆపార్టీని వీడి మంగళవారం నూతన సర్పంచ్ కూనూరు సాయి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. చేరికలకు పూర్తి బాధ్యతలు బీఆర్ఎస్ మండల నాయకుడు అంతటి రమేష్ గౌడ్ సారథ్యం వహించినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలలో కూనూరు సాయి కుమార్ గౌడ్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ఎన్నికలలో మద్దతు ఇవ్వకపోవడంతో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకొని భారీ మెజార్టీతో సర్పంచి బరిలో విజేతగా విజయం సాధించిన సందర్భంగా చిరుమర్తి లింగయ్య కు ఇచ్చిన మాట ప్రకారం గెలుపు సాధించి భారీ జన సందోహంతో మరోసారి కండువా కప్పుకొని తన జన బలాన్ని నిరూపించుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సాయికుమార్, ఉపసర్పంచ్ బైకాని ఉమా మహేష్, వార్డ్ మెంబర్స్, గోగు ప్రమిల రమేష్, మేడి ఆంజనేయులు, నేరడి మానస సురేష్, కదారి పావని పాపయ్య, వనం అండాలు యాదగిరి లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా కార్యకర్తలు నాయకులు యువత భారీ ఎత్తున సన్మాన కార్యక్రమం అనంతరం పార్టీ చేరికలు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు అంతటి పద్మ రమేష్ గౌడ్, బద్దుల ఉమారమేష్ యాదవ్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలు కాపాడడంలో పోలీస్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకం..

### సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్



**నేరేడుచర్ల (జనంసాక్షి ) :** ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలు కాపాడడంలో పోలీస్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్ అన్నారు. నేరేడుచర్ల మండలంలో మూడవ విడత పంచాయతీ ఎన్నికల్లో బందోబస్తు మండల పరిధిలో విధులకు పోలీస్ హాజరవుతున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు.బందోబస్తు విధుల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా అంకిత భావంతో క్రమశిక్షణతో బాధ్యతలు నిర్వహించాలన్నారు. ఎన్నికల అధికారి సూచనలను పాటించాలని ప్రతి పోలీస్ అధికారి సిబ్బంది ఎన్నికల కోడ్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. 100 మీటర్ల దూరంలో ఎటువంటి ప్రచారం చేయరాదు, మొబైల్ ఫోన్లను అనుమతి లేదన్నారు,వాటర్ బాటిల్, ఇంక్ బాటిల్ లు, తీసుకెళ్లకుండా చూడాలని, పోలింగ్ స్టేషన్ ఏరియా చుట్టుపక్కల ఎట్టి పరిస్థితులను జనాలు గుమిడి గుమిడి ఉండకుండా చూసుకోవాలని, ఓటింగ్ ప్రక్రియ సులభతరంగా జరగాలంటే మొదటి నుండే పోలింగ్ స్టేషన్ లోపలికి వెళ్ళే చోట, క్యూ లైన్ ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం నేరేడుచర్ల ఎస్సై రవీందర్ నాయక్ మాట్లాడుతూ మండల పరిధిలో ఎన్నికల విధులకు డీఎస్పీ ఒకరు. సిఐ 01, ఎస్ఐలు 04, ఏ ఎస్ఐ 07, హెడ్ కానిస్టేబుల్ 10, పోలీస్ సిబ్బంది 50, హోంగార్డులు 23 మంది, మొత్తం 96 మంది విధులకు హాజరవుతున్నట్లు తెలిపారు.





## కుష్టు వ్యాధి సర్వే పై శిక్షణ

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 16 (జనంసాక్షి):** జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలకు ఎల్సీడీసీ సర్వేపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 18 నుంచి 31 వరకు 14 రోజుల పాటు ఇంటింటా కుష్టు వ్యాధి గుర్తింపు సర్వే నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి తెలిపారు. జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ సర్వే ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి వంశపారంపర్యం కాదని, ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం అవుతుందని తెలిపారు.

ప్రజలు ఆశా కార్యకర్తలకు సహకరించాలని కోరారు.

## నూతన సర్పంచ్ స్వర్ణ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**పెన్ పహాడ్ డిసెంబర్ 16 (జనం సాక్షి) :** మండల పరిధిలోని లింగాల గ్రామంలో గత ఆదివారం జరిగిన గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికలలో గెలుపొందిన నూతన సర్పంచ్ గార్లపాటి స్వర్ణ శ్రీనివాస్ రెడ్డిని మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నెమ్మాది రఘువర్మ, యువ నాయకులు సలిగంటి రాకేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రణపంగ విజ్ఞాన్ ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాను కప్పి ఘనంగా సన్మానించారు ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ తనకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి, సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు...రఘు వర్మ మాట్లాడుతూ స్వర్ణ ఇలాంటి పదవులు ఇంకా అనేక అధిరోహించి ఉన్నంతంగా ఎదగాలని ఆకాంక్షించారు...





## గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

సూర్యాపేట(జనంసాక్షి) :

పెన్ పహాడ్ మండలం ఎన్.అన్నారం బ్రిడ్జి గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన సుందరి రామారావును పెరిక సంఘం జిల్లా నాయకులు మంగళవారం ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అనంతరం నూతన సర్పంచ్ గా ఎన్నికైన సుందరి రామారావు మాట్లాడుతూ తనను ఆశీర్వదించి గెలిపించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు.గ్రామస్తులందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బొలిశెట్టి మధు, ముత్తినేని చంద్రశేఖర్, బందు వీరయ్య, బందు శ్రీధర్, పోకల రాములు తదితరులు పాల్గొన్నారు.

## భగ్గుమన్న ముస్లిం సంఘాలు ముస్లిం మహిళా డాక్టర్ హిజాబ్ ను బలవంతం గా తొలగించిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ను భర్తరఫ్ చేసి సుమోటోగా కేసులు నమోదు చేయాలి





**భువనగిరి, డిసెంబర్ 16 (జనం సాక్షి)**

బీహార్ లో జరిగిన ఒక కార్యక్రమం లో ముస్లిం మహిళా,డాక్టర్ షమా పర్వీన్ కు అపాయింట్మెంట్ లెటర్ ఇచ్చే క్రమం లో మహిళా డాక్టర్ హిజాబ్ బురా? ధరించి కార్య క్రమానికి వచ్చింది. ముఖ్యమంత్రి నితీష్ బలవంతం గా ఒక మహిళా అని చూడకుండా తన చేతులతో బురా? ను తొలగించడం జరిగింది.ప్రజా స్వామ్యం లో ఒక ముఖ్య మంత్రి అయి ఉండి మహిళను అగౌరవ పరచడం చాలా, సిగ్గుచేటు అని వెంటనే ముఖ్య మంత్రి,పదవి నుండి అతడిని బర్తరఫ్ చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద ముఖ్య మంత్రి దిష్టి బొమ్మను దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఇంతటి ఘాతుకానికి పాల్పడిన నితీష్ కుమార్ పై కేసులు నమోదు చేయాలనీ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు మొదల య్యాయని ఒక మహిళను కించ పరచడం రాజ్యాంగ విరుద్ధమని మండి పడ్డారు.వెంటనే రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము కలగ చేసుకొని ఒక మహిళను అవమానం చేసిన ముఖ్యమంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేసారు. ఇటువంటి సంఘటన లి పునరా వృతమైతే చర్యలు తీవ్రంగా ఉంటాయని ముఖ్యమంత్రి ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి మృతికి కారణమైన వారిని శిక్షించాలని కూతురి ధర్నా..

○వ్యక్తిని కారుతో గుద్దిన ప్రియదర్శిని కాలేజీ డైరెక్టర్ చలపతిరావు.. ○మృతి చెందిన సాల్మన్ రాజ్ అనే దళితుడు.. ○పరారీలో ప్రియదర్శిని కాలేజీ డైరెక్టర్ చలపతిరావు.. ○న్యాయం కోసం బాధితులు కాలేజీ ముందు ధర్నా.. ○బాధితులను ఒప్పించేందుకు పోలీసుల ప్రయత్నం.. ○బాధితుల పక్షాన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు.. ○కుటుంబానికి మద్దతిచ్చిన దళితు సంఘాలు..










**భద్రాద్రి కొత్తగూడెం. డిసెంబర్ 16 /జనంసాక్షి :** తన తండ్రి మృతికి కారణమైన వ్యక్తిని శిక్షించాలని తమ కుటుంబానికి న్యాయం చేయాలని ఓ దళిత బిడ్డ సంఘవి (మృతుని కుమార్తె )పోరాటం చేస్తుంది. ఆమె పోరాటానికి దళిత సంఘాల నేతలు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మద్దతునిచ్చారు. వివరాల్లోకి వెళితే రామాంజనేయ కాలనీకి చెందిన సంగయ్య ఎలియాస్ సాల్మన్ రాజు కొత్తగూడెం ఎంజీ రోడ్ దుర్గా టెక్స్ టైల్స్ లో పనిచేస్తుండేవాడు. సోమవారం మధ్యాహ్నం విద్యానగర్ కాలనీలో మూడు గంటల ప్రాంతంలో రోడ్డుపై పడిపోయి ఉండగా ప్రియదర్శిని డిగ్రీ కాలేజీ డైరెక్టర్ అతనిపై నుంచి కారును పోనిచ్చి అతని చావుకు కారణమయ్యాడు. ఈ నేపథ్యంలో అతనిపై చుంచుపల్లి పోలీసులు కేసును నమోదు చేశారు. నిర్లక్ష్యంగా వ్యక్తిని కారుతో గుద్ది అతనిపై నుంచి కారును పోనిచ్చి అతని చావుకు కారణమైన వ్యక్తిని అదుపులోనికి తీసుకుని శిక్షించాలని కుటుంబ సభ్యులు దళిత సంఘాల నాయకులు మంగళవారం హెచ్చరించారు. కారు యజమాని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ప్రియదర్శిని కాలేజీ డైరెక్టర్ శ్రీ రామనేని చలపతిరావు సోమవారం వ్యక్తి మరణించిన అనంతరం కారణం పోలీస్ స్టేషన్లో అప్పజెప్పి వెళ్లిపోయినాడు. కనీసం 10 నుంచి 20 కిలోమీటర్ల స్పీడులో కూడా వెళ్లలేని కాలనీ రోడ్డులో ఒక మనిషి పైనుంచి కారును పోనిచ్చి అతని చావుకు కారణం అవ్వడమే కాకుండా నిర్లక్ష్యంగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చేతులు దులుపుకొని పరారవ్వడం పట్ల కుటుంబ సభ్యులు దళిత సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు కాలేజీ ఎదుట తండ్రి మృతదేహాన్ని పెట్టుకొని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ రాష్ట్ర కార్యవర్గ, పీసీసీ సంవిధాన్ బచావో కమిటీ సభ్యులు ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జె బాలశౌరి మాట్లాడుతూ ప్రియదర్శిని కాలేజీ యాజమాన్యం డైరెక్టర్ చలపతిరావు వెంటనే ఇక్కడకు రావాలని డిమాండ్ చేస్తూ ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో డీఎస్పీ ఆధ్వర్యంలో ఎలక్షన్ విధుల్లో ఉన్న పోలీసులు అక్కడికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను సముదాయించే ప్రయత్నం చేశారు.. కుటుంబ సభ్యుల మాత్రం తన తండ్రి చావుకు కారణమైన వ్యక్తిని వెంటనే పోలీస్ స్టేషన్కు తీసుకురావాలని మొండిపట్టు పట్టారు. తండ్రి చావుకు కారణమైన ప్రియదర్శిని డిగ్రీ కాలేజీ డైరెక్టర్ చలపతిరావును అదుపులోకి తీసుకోవాలని పోలీసులు ప్రయత్నించినా గాని కోదాడకు పరారైన చలపతిరావు అందుబాటులోకి రాలేదు. ఏది ఏమైనా ఎలక్షన్ విధులకు ఆటంకం కలుగుతుందని పోలీసుల ఎలక్షన్ విధులకు సహకరించాలని ఎలక్షన్ అనంతరం గురువారం ఉదయం తప్పనిసరిగా ఉదయం 10 గంటలకల్లా చుంచుపల్లి పోలీస్ స్టేషన్ కు తీసుకువస్తామని బాధితులకు దళిత సంఘాల నాయకులకు హామీ ఇవ్వడంతో అందరూ ధర్నా విరమించారు. బాల శౌరి మాట్లాడుతూ గురువారం డైరెక్టర్ చలపతిరావు సాల్మన్ రాజు కుటుంబానికి న్యాయం చేయాలని లేకుంటే ప్రియదర్శిని డిగ్రీ కాలేజీని స్తంభింప చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శోభ, ఆరిఫ్, నిస్సార్ ఇతర దళిత సంఘాల నేతలు మందా హనుమంతు,పూల రవీందర్, రామాంజనేయ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

**కొసమెరుపు..**

సోమవారం మధ్యాహ్నం దళితుడు సాల్మన్ రాజును కారుతో తొక్కించిన కారు ఓనర్ చలపతిరావుతో పాటు స్థానిక అధికార పార్టీ నాయకులు కారులోనే ఉన్నారని ముందు రోజు జరిగిన ఎలక్షన్ ఫలితాల అనంతరం ఫుల్లుగా పార్టీ చేసుకుని భోజనానికి బయటకు వెళుతున్న సమయంలో ఈ సంఘటన జరిగినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. పట్టపగలు మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో రోడ్డుపై వ్యక్తిని ఆక్సిడెంట్ చేసి పడిన మనిషిని సైతం చూడకుండా కారు ఎక్కి తొక్కించడం చూస్తుంటే మానవత్వం మంట కలిసి పోతుందని అర్థమవుతుంది. కుక్కకన్నా హీనంగా మనిషిని కారుతో తొక్కించిన ప్రియదర్శిని కళాశాల డైరెక్టర్ చలపతిరావు మరియు ఇతర అధికార పార్టీ నాయకుల పై ఏ మేరకు పోలీసులు చర్యలు తీసుకుంటారు వేచి చూడాల్సిందే...



## మండలంలో 23 సర్పంచ్ స్థానాలను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు

**జడ్పి టిసీ, ఎంపిటిసి, ఎన్నికల్లో సత్తాచాటుతాం**

**కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు**

**పెన్ పహాడ్, డిసెంబర్ 16 (జనంసాక్షి):** పెన్ పహాడ్ మండల పరిధిలోని 23 గ్రామాలలో సర్పంచ్ స్థానాలను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్ రావు అన్నారు.మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విజయం దివంగత మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి ఘనమైన నివాళిగా అర్పిస్తున్నామని తెలిపారు.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ ల సహకారంతో అత్యధిక మెజారిటీ సర్పంచ్ స్థానాలు కైవసం చేసుకున్నామని చెప్పారు. 429 ఓట్లతో మెజార్టీ సాధించిన పెన్ పహాడ్ సర్పంచ్ ఒగ్గు రవి, 309 ఓట్లతో మెజార్టీ సాధించిన జల్మలకుంట తండా సర్పంచ్ భూక్యా జామా నాయక్ లను శాలువాతో సన్మానించి అభినందించారు ఈ కార్యక్రమంలో పెన్ పహాడ్ సర్పంచ్ ఒగ్గు రవి,జల్మల కుంట తండా సర్పంచ్ భూక్యా జామా నాయక్, కాంగ్రెస్ నాయకులు రాంబాబు గౌడ్, నరేష్, గోవిందు,వెంకన్న, బిక్షం,జెత్ర,బొజ్జ, వినోదు, బాబు, కో టయ్య, సైదులు, సైదా, శంకర్ బాలకోట, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర స్థితిలో రంగన్ బావి గ్రామం రహదారి

**చండూరు డిసెంబర్ 16 (జనంసాక్షి)**

చండూరు మండల పరిధిలోని కస్తాల గ్రామం నుండి గుర్రంపోడు మండలం రంగన్ బావి గ్రామంకు వెళ్లే రహదారి కంకర తేలి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. దూరం నుండి చూస్తే రహదారి ఉందో... లేదో... తెలియని పరిస్థితి ఉంది. నిత్యం ఈ మార్గం గుండా ఆటోలు, బైక్ లు, ట్రాక్టర్లు, వాహనదారులు ఒక్కో అడుగు భయంతో ముందుకు సాగాల్సి వస్తోంది. గతంలో ఎప్పుడో పోసిన కంకర మట్టి రోడ్డు కావడం వలన వర్షాలకు మట్టి కొట్టుకొని పోయి కేవలం కంకర మాత్రమే మిగిలింది. ఈ కంకర కారణంగా వాహనాలు జారి పడి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు చెప్తున్నారు. ముఖ్యంగా రాత్రివేళ ఈ రహదారి గుండా ప్రయాణం చెయ్యాలంటే... ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని భయంతో వెళ్లాల్సిన పరిస్థితి. కానీ.. అవసరాల కోసం ఈ రోడ్ తప్ప మరో ప్రత్యామ్నాయ రహదారి లేదు. అని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే బీ.టీ రోడ్డు వేసి ప్రజల ప్రాణాలకు హాని కలగకుండా రక్షణాత్మక చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రతి రోజూ ఈ రోడ్డు మార్గం గుండా వందలాది మంది ప్రయాణించే విషయాన్ని అధికారులు గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



## కిడ్నీ మార్పిడి కోసం సరస్వతి విద్యామందిర్ ఆర్థిక సహాయం

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 16 (జనంసాక్షి):** పట్టణ కేంద్రానికి చెందిన జోగు కళ్యాణ్ రెండు కిడ్నీలు ఫెయిల్ కావడంతో చికిత్సకు సుమారు రూ.15 లక్షలు అవసరమైంది. ఈ నేపథ్యంలో శ్రీ సరస్వతి విద్యామందిర్ పాఠశాల యాజమాన్యం మానవతా దృక్పథంతో రూ.25,000 ఆర్థిక సహాయం అందించింది. ఈ సహాయాన్ని చైర్మన్ సత్యనారాయణ, హెడ్మాస్టర్ భాస్కర్ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేటలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిని కలిసిన నూతనంగా ఎన్నికైన గుంజలూరు గ్రామ సర్పంచ్ బొల్లికొండ సైదులు, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు